# ట్రెసా ఆధ్వర్యంలో రూ . 75 లక్షల ఇన్సూరెన్స్ చెక్ పంపిణీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ కుటుంబానికి ?75,00,000/- లక్షల రూపాయల చెక్ అందజేశారు. ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా గతంలో ట్రెసా ఆధ్వ ర్యంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల కు ఇన్సూరెన్స్ చేయించారు. దానిలో భాగంగా ఈ చెక్ సోమవారం పంపిణీ చేశారు. అదే విధంగా ట్రెసా అనుబంధంగా నిజామాబాద్ రెవెన్యూ ఉద్యోగుల సేవా సంస్థ "హెల్పింగ్ హార్ట్స్" ఆధ్వర్యంలో బీడీఎస్ విద్యార్థి ఓంకార్ కు ?25,000/- ల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో భాగం గా జిల్లా రెవెన్యూ డైరీ ను కూడా అతిథులు ఆవిష్కరించారు. ముందుగా ట్రెసా జిల్లా అధ్యక్షులు రమన్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రెవెన్యూ ఉద్యోగుల కు ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా అత్యవసర సమయాల్లో ఆదుకోవాలని నిజామాబాద్ జిల్లా ట్రెసా ప్రయత్నం చేస్తుందని, గతంలో ఒక ఉద్యోగి మరణించిన సందర్భంలో కోటి రూపాయలను అందించామని తెలిపారు.

అదేవిధంగా ఈ మధ్య ముఖ్య మంత్రి ఉద్యోగుల కు ఆక్సిడెంటల్ డెత్ విషయం లో కోటి రూపాయల ఇన్సూరెన్స్, సాధారణ మరణాల విషయంలో 10 లక్షలు చెల్లించే విధం గా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పీసీసీ అధ్యక్షులు,





ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ గుండె లాంటిదని, ప్రభుత్వ విజయాలకు రెవెన్యూ శాఖ కీలకం అని చెపుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్న నిజామాబాద్ ట్రెసా కార్యవర్గాన్ని అభినందిం చారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హెల్త్ ఇన్సురెన్స్ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి క్యాష్ లెస్ హెల్త్ కార్డ్స్ ఇవ్వడానికి ఆరోగ్య ట్రస్ట్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ట్రెసా సభ్యత్వం ఉన్న ఈ ట్రస్ట్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ ఉద్యోగుల కు సేవలందేలా ట్రెసా కృషి చేస్తుందని ప్రకటించారు. రెవెన్యూ శాఖ లో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న 632 మంది ఔట్‌సోర్సింగ్ ఆపరేటర్లను కొనసాగించాలని, 61 సం. ల పైబడిన వీఆర్ఎ ల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వీఆర్ఎ ల కారుణ్య నియామకాలు తదితర విషయాలను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు. స్పందించిన ముఖ్య అతిథులు వీలయినంత త్వరగా ముఖ్యమంత్రి తో ట్రెసా సమావేశం ఏర్పాటు చేస్తామని రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర నాయకులు రాజ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మేయర్ ఉమారాణి, నుడా ఛైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్డీవో రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ట్రెసా నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమన్‌రెడ్డి, ప్రశాంత్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్లు, పెద్ద సంఖ్యలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధవత్ నరేందర్




కరీంనగర్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధవత్ నరేందర్ ని ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంజి యాదవ్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని ఒక రిసార్ట్లో కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతా ఆఫీస్ నుండి ధర్మేందర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల సురేష్ హాజరయ్యారు. అనంతరం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బాధవత్ నరేందర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దీపక్, మహేష్, సాయికుమార్, సెక్రెటరీగా గోపి, సూర్య, కార్తీక్, వంశీ, జాయింట్ సెక్రటరీగా సాయి, రాజు, శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓ యువకుని పై ఫోక్సో కేసు నమోదు

## నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు



రుద్రూర్, బతుకమ్మ :రుద్రూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఓ యువకుని పై పోక్సో కేసు నమోదు అయింది. ఓ యువకుడు ఓ బాలికను వేదిస్తుండటంతో ఆమె ఎదురు తిరిగింది. ఆ బాలిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా, బాలికను వేధించిన యువకుని పై రుద్రూర్ పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలిక పాఠశాలకు వచ్చే సమయంలో ఒంటరిగా చూసి వేగించటంతో పాటు భయ భ్రాంతులకు గురి చేయడంతో ఆమె తండ్రితో పాటు పోలీసులను ఆశ్రయించారు. యువకుడిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు బాగా పెరిగేలా కృషి చేయాలి





## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

భిక్కనూరు, బతుకమ్మ : పల్లె లో ప్రభుత్వాలు నాటిన మొక్కలు బాగా పెరిగేలా ప్రతిరోజు నీరు పోసి పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామంలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాలు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి పనులను నాణ్యతతో పూర్తి చేసుకుని ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం పొందాలన్నారు. పల్లె ప్రగతి వనాల్లో మొక్కలకు ప్రతిరోజు నీరు అందించాలని పిచ్చి మొక్కలు తొలగిస్తూ ప్రకృతి వనాలలో శుభ్రతను పాటిస్తూ క్రమం తప్పకుండా నిర్వాహణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల, డిఎల్పిఓ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో రాజ్ కిరణ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఆయా శాఖల అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువకుని అదృశ్యం

## కేసు నమోదు



రుద్రూర్, బతుకమ్మ :రుద్రూర్ మండలంలోని సులేమాన్ నగర్ గ్రామానికి చెందిన మోరే అజయ్ కుమార్ (25) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై సాయన్న పేర్కొన్నారు. ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. సులేమాన్ నగర్ గ్రామానికి చెందిన మోరే కాంతాబాయి ఈ నెల 4వ తేదీన కోపర్గ గ్రామానికి పొలం పనికి వెళ్ళగా, సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి కుమారుడు అజయ్ కుమార్ ఇంట్లో లేడని, తిరిగి ఇంటికి రాకపోయేసరికి రెండు ఫోన్ లకు కూడా సంప్రదించగా, ఫోన్ లు స్విచ్ ఆఫ్ వచ్చిందని, ఆ రోజు నుండి చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో సోమవారం రోజున పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, తల్లి మోరే కాంతాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# ముస్లీం సోదరులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



బాన్సువాడ, బతుకమ్మ : రంజాన్ నెల ప్రారంభమై ఉపవాస దీక్షలు (రోజా) నిర్వహించుకుంటున్న తరుణంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ జుబేర్ నివాసంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు రోజా ఉపవాసం దీక్షలు విడిచి మగ్రిబ్ నమాజు చేసిన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందుకు పార్టీలకతీతంగా దాదాపు 400 మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్ల రత్నకుమార్, బి.ఆర్.ఎస్.వి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవట్టి సాయిబాబా, మహమ్మద్ ఇషాక్, కోనాపూర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

## సోమవారం 676 మంది విద్యార్థులు గైర్హాజరు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలియజేశారు. సోమవారం మొదటి సంవత్సరం భౌతికశాస్త్రం, అర్థ శాస్త్రం, ఒకేషనల్ పరీక్షలు జరగగా 96.7 శాతం విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. 676 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయ్యారని తెలియజేశారు. మొత్తం 20,413 మంది విద్యార్థులకు గాను 19,737 మంది హాజరయ్యారని తెలియజేశారు. జనరల్ లో మొత్తం 17,578 మంది విద్యార్థులకు 17,073 మంది, ఒకేషనల్ లో 2,835 మంది విద్యార్థులకు గాను 2,664 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. జిల్లాలో మొత్తం 58 పరీక్షా కేంద్రాలకు గాను 55 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలిపారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి 8 పరీక్ష కేంద్రాలు, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 13, హై పవర్ కమిటీ 6, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లు మొత్తం 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారని ఆయన తెలిపారు.

# అంబేద్కర్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలో గతంలో నిర్మించిన అంబేద్కర్ భవనం శిథిలావస్థకు చేరుకుందని అట్టి భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి ఇందల్వాయి అంబేద్కర్ సంఘం అధ్యక్షు లు పాశం చిన్న నర్సింలు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తక్షణమే ఎస్టిమేట్ చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. సంఘ భవ నాన్ని మరమ్మత్తులు చేయడానికి నిధులు మంజూరు చేస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పూజ్యం వీరయ్య, తుమ్మల నరేష్, జెగ్గ లక్ష్మణ్, కమ్మరీ నడిపి గంగారాం తదితరులు పాల్గొన్నారు.